# విముక్తి

గుక్కపెట్టి ఏడుస్తున్న తన పది రోజుల పసికందుని గాఢంగా హృదయానికి హత్తుకుంది అమృతం. హత్తుకొని ఆ పసికందులా అమృతం కూడా రోదించసాగింది.

తల్లి కౌగిలిలోనే వున్నానని గ్రహించి కాబోలు పసిపిల్ల ఏడుపు ఆపింది కాని, అమృతం మాత్రం రోదిస్తూనే వుంది. ఆ పసికందు అమృతానికి వున్న ఒకే ఒక్క సంతానం. పదిరోజుల క్రితం అమృతానికి తల్లి స్థానాన్ని అందించిన ఆ పసికందుకి గాని, నిజానికి ఆ ఇంట్లోని మరెవ్వరికీ తెలియని అమృతం మనస్సులోని వింత కోరిక.

వింత కోరిక కాదు. విషతలంపు. ఆ పసికందుని గొంతు నులిమి చంపేయాలన్న కోరికని, తలంపుని నాలుగు నెలల నుంచి అతి ప్రయత్నం మీద అణచుకొంటోంది అమృతం. తనకుకూతురంటే అపరిమితమయిన ప్రాణం. అయినా తన బిడ్డని బ్రతకనివ్వకూడదనే కోరికను ఏమీ చంపుకోలేకపోతోంది అమృతం.

చివరికి, ఆ పదోరోజున ఆ కోరిక తీవ్రతకు లొంగిపోయింది అమృతం. అప్పటికప్పుడే నిద్రలోకి జారి పోయిన తన బిడ్డని ఆప్యాయంగా చూసింది అమృతం.

అంతా తన పోలికే. తనలా అందంగా, హోదాగా వుంటుంది. గడ్డం మీద వున్న ఆ నల్లటి పుట్టుమచ్చ కూడా తనని గుర్తు చేస్తుంది ఎవరికయినా.

అమృతం చేతులు ప్రేమగా నిమిరినా, నిద్రలో వులిక్కి పడే పసికందుని. 'తనీ పని చేయగలదా? కన్న బిడ్డని చంపగలదా? అన్న ఆలోచన కలిగింది.' తప్పక చేయగలవు, అమృతం తల్లి ప్రేమ చెప్పింది.

ఇక తన కూతురు బ్రతకకూడదు. చచ్చిపోవాలి. ఓ స్థిరనిశ్చయానికి వచ్చింది అమృతం.అంత దాకా ప్రేమగా




వణుకుతున్న అమృతం రెండు చేతులూ ఆ పసికందు లేతమెడ మీదకు వెళ్ళాయి.

ఊపిరి పీల్చుకోడానికి ఏదో అడ్డు పడ్డట్టుగా, ఉక్కిరిబిక్కిరి అయింది అమృతం. తేరుకొని, కళ్ళుమూసుకుంది. అమృతం రెండు చేతులూ క్రమంగా బిగుసుకుంటూంటే, మెలకువ వచ్చి, ఊపిరి అందక, ఉక్కిరి బిక్కిరి అవసాగింది ఏడుస్తూ ఆ పసికందు.

రెండు నిమిషాలు చాలు అనుకుంది అమృతం. ఆ పసికందుతో పాటుగా ఏడుస్తోంది అమృతం, తన బిడ్డని చంపుతూ.

• • •

తనకి నెల తప్పిందని తెలియగానే కొద్దిగా కూడా విచారించలేదు అమృతం. అందరి ఆడ పిల్లలాగే సంతోష పడింది. ముచ్చట పడింది. భవిష్యత్తు గురించి ఆలోచించలేదు. పుట్టబోయే బిడ్డని గురించి ఆలోచించ సాగింది.

పుట్టబోయే బిడ్డ కొడుకు అయితే బావుండునని వెయ్యి దేవుళ్ళకి మొక్కుకుంది అమృతం. తన చెల్లెలితో చెప్పిందా సంగతి. చెల్లెలు అందరికీ తెలియ చేసింది. కొంతమంది ఈర్ష్య పడ్డారు. కొంతమంది సంతోషపడ్డారు. కొంత మంది విచారపడ్డారు.

నెలలు నిండుతున్న కొద్దీ, రోజులు గడుస్తున్న కొద్దీ, ప్రసవం దగ్గర అవుతున్న కొద్దీ అమృతం ఇంకా భూమి మీదికి చేరని తన కొడుక్కి చాలదగ్గిరయి పోయింది. మానసికంగా అమితంగా ప్రేమించసాగింది తన కొడుకుని.

వెయ్యి దేవుళ్ళని మొక్కుకుంది అమృతం. ఎలాగయినాసరే దేవుడు తనకి కొడుకునే ప్రసాదించాలని. కొడుకు కలిగితే తప్పకుండా కొడుకు పుట్టు వెంట్రుకలు నరసింహస్వామికి, కొండ మీదకి నడచి ఎక్కి సమర్పించుకుంటానని మొక్కుకొంది కూడా.

ఆ ఇంట్లో అప్పటికే అయిదు ప్రసవాలు అయాయి, అమృతం ఈ దేరి నప్పటి నుంచి, అయిదుగురికీ కొడుకులే కలిగారు. కూతురే కలగాలని కావాలనుకున్న వాళ్ళు నిరుత్సాహ పడ్డారు.

నెలలు నిండుతున్న కొద్దీ అమృతానికి పురమాయించటంలేదు పనిని. మిగతా వాళ్ళే చేసుకుపోతున్నారు ఇష్టం వున్నా. లేక పోయినా. సూటీపోటీ మాటలు వ్యంగ్యంగా అని, అమృతాన్ని నొప్పించడానికి మాత్రం ప్రయత్నం చేశారు మిగతావాళ్ళు.

---

## ఆదివారం:

జీవితయాత్రలో నేనొక మూడోతరగతి ప్రయాణీకుణ్ణి
నిర్భయంగా బతకడానికి నోచుకోలేని అర్భకుణ్ణి.
వారమంతా రాబోయే ఆదివారం కోసమని
ఆత్రంగా ఎదురు చూస్తూ చాకిరి చేస్తున్నవాణ్ణి.

ఆ మాటలా, వాళ్ళ మనస్తత్వాలా వగ్గుహాలనుంచి అమృతానికి అలవాటే కద్దు అంతగా బాధపడలేదు. రెండు మూడుసార్లు గవర్నమెంట్ డాక్టర్ దగ్గరకి తీసుకెళ్ళారు అమృతాన్ని.

డాక్టర్ని ఆత్రంగా అడిగింది అమృతం కొడుకు పుడతాడో, కూతురు పుడుతుందో చెప్పగలరా అని. చిన్నగా నవ్వి అన్నారు డాక్టర్.

"అది చెప్పగలిగితే కోట్లు గడించగలిగి వుండేవాణ్ణి. తెలీదు చెప్పలేను."

"పోనీ కొడుకు పుట్టేందుకు ఏదయినా మందు ఇవ్వగలరా, లేక అదీ చేతకాదా?"

"లేదమ్మాయ్ అలాంటి మందే లేదు. ప్రపంచంలో"

డాక్టర్ సమాధానం నచ్చలేదు అమృతానికి. అయినా చేయగలిగింది ఏమి లేదు.

తొమ్మిదో నెల నిండుతూంటగా అమృతానికి అప్పుడప్పుడు అనిపిస్తూండేది తన కడుపులోని పిండం కదులుతున్నట్లుగా. అది తన భ్రమో, నిజమో తెలియలేదు. మిగతా వాళ్ళని అడుగుదామనుకున్నా, సిగ్గు అడ్డువచ్చి అడగలేదు అమృతం.

వర్షాకాలంలో, విపరీతంగా మూడు రోజులుగా వర్షం కురుస్తున్న, వారంలో, ఓ రోజు మధ్యాహ్నం అమృతానికి నొప్పులు రావడం ప్రారంభించాయి.

అమృతాన్ని రిక్షాలో గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు అరగంట సేపు బెడ్ ఖాళీ లేదని తగూ పడ్డాక ఓ బెడ్ ఇచ్చిందినర్సు. పదిరూపాయలు ముట్ట చెప్పాక.

"కొడుకే పుడతాడుకదా?" పుట్టదేమో నన్న భయం ప్రస్ఫుటమయ్యేలా, అమాయకంగా అడిగింది అమృతం నర్సుని.

కొన్ని వందలసార్లు అలాంటి ప్రశ్నలు విని విని అలసిపోయిన నర్సు అన్నది నవ్వు పులుముకొని.

"కూతురు పుట్టినా కొడుకుగా మార్చేస్తాను, మందువేసి సరేనా?"

---

**ఆదివారం:**

కాని, అపురూపంగా ఎదురుచూసిన ఆదివారం
నాపట్ల ఒక్కసారైనా కనికరించి కాలేదు వరం!

మరోగదిలోకి తీసుకెళ్ళారు అమృతాన్ని. ఓ పెద్ద టేబిల్ మీద పడుకోబెట్టారు. డాక్టరమ్మ కామోలు అనుకుంది అమృతం, జుట్టు కొద్ది కొద్దిగా నెరుస్తున్న, ఏభై ఏళ్ళ ముసలావిడ రాగానే.

"రెడీ మేడమ్" అన్నది నర్సు ఆవిడతో.

ఆవిడ తల వంకించి చూసింది అమృతం వంక.

"రెండు చేతులూ ఇక్కడ వుంచి, పిడిని పట్టుకో" అన్నది ఆవిడ.

అమృతం రెండు చేతుల్ని వెనక్కి వుంచి, గట్టిగా పట్టుకుంది ఓ రాడ్ని. ఆయాసపడుతూ మూలగ సాగింది. కొద్ది కొద్దిగా మూలుగు ఎక్కువ కాసాగింది.

అమృతం కళ్ళు మూసుకొని, పళ్ళు బిగించి, రెండు చేతులూ గుప్పెటలా చేసి, బలంగా పట్టుకుంటూ రాడ్ని ఒళ్ళు బరువుగా వుంది. ఇంకా ఇంకా బరువెక్కువగుతున్నట్లుగా వుంది.

కెవ్వున అరచి, బలమంతా వుపయోగించి పట్టుకుంది ఆ రాడ్ని రెండుచేతులతో అమృతం.

కెవ్వు కెవ్వుమని వినిపిస్తున్న ఏడుపు విని ఈ లోకంలోనికి వచ్చింది అమృతం మళ్ళీ. నర్సు మంచం మీద చెమటని తుడుస్తోంది ఒళ్ళంతా తేలికయిపోయింది.

"కొడుకేనా?" బలహీనంగా అడిగింది అమృతం తన మొదటి ప్రశ్నని.

సమాధానం చెప్పలేదు చుట్టు ప్రక్కల వాళ్ళెవరూ. కొంచెం సేపు సమాధానం కోసం ఎదురు చూసి అడిగింది మళ్ళా అదే ప్రశ్న.

"చూడు" చూపించింది నర్సు బిడ్డని.

పరీక్షగా, పరిశీలనగా చూసింది కొద్ది క్షణాలు బొడ్డు దగ్గర ఎర్రగా వుంది,

"బతికేవుందా?" అడిగింది అమృతం చలనం లేకుండా వున్న ఆ రక్తపు ముద్ద వంక అనుమానంగా చూసి

---

## ఆ ది వా రం !

ఒక ఆదివారం వెళదామని అనుకున్నాను షికారు
అనాడే, అలిగి రిపేరు కావాలని మారాం చేసింది అయ్యగారి కారు

"బ్రతికేవుంది కూతురు".

కూతురు!

" పితేవంలా వుంటుంది బ్రతికి వన్నాళ్ళు ....." అని అమృతానికి అర్థం కాని ఇంగ్లీష్ వాక్యమేదో అన్నది డాక్టర్.

మరో నిముషంలో డాక్టర్ వెళ్ళిపోయింది తన పనయి పోయినట్లుగా.

"ఏడవదేం?" అడిగింది అమృతం, కళ్ళుమూసుకొని పడుకొనున్న కూతురుని చూస్తూ.

నర్సు నవ్వుతూ కొద్దిగా కదిలించింది ఆ పసిగుడ్డుని. వెంటనే ఆపసికందు ఏడవటం ప్రారంభించింది.

"ఎత్తుకో" అందించింది నర్సు అమృతానికి.

అప్రయత్నంగా, ప్రేమగా చేతులు చాపి అందుకుంది అమృతం తన కూతురుని.

"కొడుకుకాదు నేననుకున్నట్టుగా కూతురు, కూతురు" గొణుక్కొంది అమృతం.

"అలాకాదు ఎత్తుకొనేది" మందలించింది నర్సు ఎలా ఎత్తుకోవాలో చూపించింది.

ఇంటికి వెళ్ళింది అమృతం మర్నాడు. అమృతం కూతుర్ని చూసి తెగ మురిసి పోయారు అంతా. 'అచ్చం నీలాగే వుంది' అన్నారు అమృతం తల్లి అందరి కన్నా ఎక్కువగా సంతోషపడింది

"నిన్ను ఉద్ధరించేందుకు కూతుర్ని కన్నావ్. ఇంటిపట్టునే పడివుండి నీవృద్ధాప్యంలో నీకుఇంత గంజికాసి పోసేందుకు ఆశవుంది" అన్నది.

అనవసరంగా తన కడుపున పడ్డ దుఃఖం, అమృతానికి క్రమంగా కోపం, విసుగు ఏర్పడ సాగాయి తన కూతురు మీద కొడుకు పుట్టలేదన్న కోపం బాధ అధికం కాసాగాయి.

"నాకన్నా అందంగా వుంది నా మనమరాలు. ఇంత మంచి మనుమరాలిని కన్నందుకు ఇదిగో తీసుకో" అని కొత్త చీరని అందించింది అమృతానికి, అమృతం తల్లి.

అమృతం మనస్సులో కొడుకు కలగ

---

**ఆదివారం:**

ఇంకో ఆదివారం సిన్మాకెళ్దామంది మా శ్రీమతి
అర్జంటు పన్లు పురమాయించిందప్పుడే అయ్యగారి శ్రీమతి.

లేకున్న బాధ తగ్గి, కూతురు మీద జాలి ప్రేమ పొంగసాగాయి. వద్దనుకున్న సహజంగా కలగ సాగింది ప్రేమ తన కూతురి మీద. ఒక్క క్షణం వదలి వుండ కుండా తనే చూసుకో సాగింది స్వయంగా తన పాపకి, కావల్సినవన్నీ.

ఒక్కో విస్మయంగా నిద్రపోతున్న ఆ పసికందుని చూసి అనుకొంటుంది అమృతం.

"చిత్రం! నాపట్టు మచ్చని కూడా పుణికి పుచ్చుకొని పుట్టింది ఇది. పెద్ద యితే, దీని మొహంలోకి చూస్తూంటే, అచ్చం తన చిన్నప్పుడు అద్దంలో చూచు కొంటున్నట్లుగా వుంటుంది బహుశ."

ఈ వారం రోజుల్లో అమృతం చాలా ఆలోచించింది. ఇంతవరకూ తను జీవి తంలో ఎన్నడూ ఆలోచించనంతగా. తన పాప భవిష్యత్తు గురించే ఆలోచన లన్నీ. ఒకటి రెండు సార్లు తన కూతురిని ఎక్కడయినా వదలి వచ్చేయాలన్న ఆలోచన కలిగింది కాని అందుకు పరి స్థితులు అనుకూలించలేదు. అనుకూలించ వనికూడా తెలుసు. మరో నెల రోజులు గనిస్తే తన కూతురు తనకు శాశ్వతంగా దూరం అయే ప్రయత్నం జరుగుతోందని గ్రహించింది అమృతం.

విశేషురాలయింది. అలా ఎప్పటికీ చేయద్దని బతిమాలింది తల్లిని. తల్లి వప్పుకోలేదు.

క్రమంగా తన బిడ్డ మీద వున్న ప్రేమంతా జాలిగా మార సాగింది. తను పడే బాధ నరకం తన బిడ్డకి కూడా కలగ కూడదనే నిశ్చయానికి వచ్చింది.

ఇక ముందు తన కూతురు గతి అమృతాన్ని విపరీతంగా బాధించ సాగింది. చిన్నప్పటి నుంచి తను పడ్డ అనేక కష్టాలు, నరకయాతన, తన పన్నెండో సంవత్సరం నుంచే తను అనుభవించిన మాలిన్యం తన కూతురుకు కూడా అంటు కుని, శాశ్వతంగా ఆ ఇరుకు జీవితంలో బందీ అయిపోతుందని భయపడింది అమృతం

చివరికి ఆలోచించి. ఆలోచించి ధైర్యం కూడగట్టుకుని, కూడగట్టుకొని,

(మిగతా 75 వ పేజీలో)

---

**ఆ ది వా ర ం :**

మరో ఆదివారం ఇంటిల్లిపాదీ చూడాలంది ఎగ్జిబిషన్
ఆమర్నాడే ఆఫీసులో ముంచుకొచ్చిందో ఇనస్పెక్షన్.

(22వ పేజీ తరువాయి)

తన కన్న కూతురుని గొంతుపిసికి చంపా లనే సంకల్పానికి వచ్చింది అమృతం.

ఆసంకల్పం వెనక అమృతం అంత దాక అనుభవించిన నరకయాతన వుంది. ఆ నరకం మళ్ళీ తన కూతురు పెద్ద దయ్యాక. తన కూతురు కూడా అనుభ వించ కూడదనే స్థిర నిశ్చయం కూడా వుంది


ప్రతీ తల్లీ తన బిడ్డ భవిష్యత్తు నందనవనంలా, సాఫీగా, హాయిగా, సుఖంగా గడవాలనే కోరుకుంటుంది. బిడ్డ ఇంకా పుట్టకుండానే, కడుపులోవుండ గానే తన బిడ్డ భవిష్యత్తు గురించి బం గారు కలలు కంటుంది. అది ప్రకృతి.

అమృతంకూడా తల్లే. అలా భావిం చటం నచిచే తన కూతురికి తన చేత నయిన రీతిలో భవిష్యత్తులోని నరకాన్ని దూరం చేసింది అమృతం — చంపి.

తన తల్లికూడా తను పుట్టగానే ఆ ధైర్యం చేసి వుంటే ఎంత బావుండేది అనుకుంటూంటుంది అమృతం ప్రతీరాత్రి, చీకటి గదుల్లో క్రుంగుతూ.

ఎందు కంటె అమృతం అందరి లాంటి స్త్రీకాదు.

అమృతం ఎవరో తెలుసా?



సౌఖ్యంకోసం స్విట్జర్లెండునుంచి ప్రత్యేకంగా ఎయిర్‌కండిషన్ రైలు నొకదాన్ని మనం తెప్పించాం. ప్రణాళికలు వేశాం. మురికివాడల నిర్మూలన. గృహనిర్మాణపథకాలు, అధికాహారోత్పత్తి, గర్భనిరోధాలు, పెద్దఎత్తున విదేశీసాయం. అయినా దారిద్ర్యం, ఆకలి, నిరాశ్రయం, నిరుద్యోగం, రోగాలూ, నొప్పులూ, తిరుగుబాటూ, అల్లర్లూ! ఒక్క కలకత్తా నగరంలోనే 6 లక్షలమంది మన పాటిపౌరులు ప్లాట్‌ఫారాలమీద బతుకుతున్నారు. (ఇ. వీ. 12-5-74) 6 లక్షలమంది, అంటే దాదాపు మన విజయవాడజనాభాకు సమానం. అయితే మరి మన ప్రణాళికలూ, బృహత్తరపథకాలూ? అన్నీ గంగలో కలిశాయి. అయినా మోటారువాహనాల తయారీతో, రాబోయే రాష్ట్రపతి ఎన్నికల సమస్యలతో, పార్టీ క్రమశిక్షణా కార్యక్రమాలతో, అణుపాటవపరీక్షలతో ఊపిరిసలపని మనకు, ఆకలితో చచ్చేవాళ్ళను గురించీ, ఫుట్‌పాత్ అమీదే, బ్రతుకులు వెళ్ళదీస్తున్న అనాధపౌరులను గురించీ ఆలోచించే తీరికెక్కడిది సార్ !

పాపం రెండువందల రూపాయలకు అమ్ముడయే కూతురు తల్లి.

బలవంతంగా మార్చే ఒక్క పతిత.

విముక్తి లభించని వ్యభిచారి.

విపరీత కోరికలు తీర్చే లైవ్‌స్టాక్. వేశ్య.

అంతేకాదు. అంతేకాదు. అంతేకాదు.

ఇప్పుడే పదిహేను సంవత్సరాలు నిండుతున్న పాప !

## నిర్మల ప్రత్యేకత

నిర్మల నిర్వహిస్తున్న శీర్షికలు విశిష్టంగా, చాలా ప్రత్యేకంగా అధునాతనంగా ఉంటున్నాయని పాఠకులు రాస్తున్న ఉత్తరాలు మాకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉన్నాయి. నిర్మల యీ ప్రత్యేకతను నిలుపుకోవడానికి శాయశక్తులా ప్రయత్నిస్తుంది. పత్రికలు సృజనాత్మకంగా వుండాలనే సూత్రానికి నిర్మల ఎల్లప్పుడూ కట్టుబడి వుంటుంది. — ఎడిటర్

(40వ పేజీ తరువాయి)

ముఖ్య విషయం ఒకటుంది — "వాసవి గారికి పెళ్ళయిందిట ఆ వూళ్ళోనె వెంకట్రావు అనె 'సోంబేరి' ఉన్నాడు—అతను వరుడు. అతను పి. యు. సి. వరకూ చదివి రోడ్డుపట్టుకు తిరిగేవాడు. మూడు నాలుగేళ్ళ క్రితం వాళ్ళ నాన్న అతనిచేత వ్యాపారం పెట్టించారు. వాళ్ళ నాన్న జాగ్రత్తవల్ల వ్యాపారం ఓ దారిలో పడింది అప్పటినుండి పెద్దమనిషిలా వ్యవహరించుతున్నాడు. ఎమ్మెస్సీ చదివి లెక్చరరుగా పనిచేస్తున్న ఆమె, చదువు లేకపోతే పోయింది కనీసం సంస్కారమైనా లేని వాణ్ణి చేసుకోవటం పిటీ కదూ." అంటూ రాసింది సువర్చల

నా మనసులో వాసవి గురించిన ఊహా చిత్రాలకు మరో దెబ్బ తగిలింది.

మరో నాలుగు నెలలకి సువర్చల నుండి ఇంకో ఉత్తరం వచ్చింది

"పండుగకి అమ్మ దగ్గరికి వచ్చాను. మొన్న మా ఫ్రెండుకి డెలివరీ అయితే హాస్పటల్‌కి వెళ్ళాను. ఆ హాస్పటలో వాసవిగారిని కలిసాను కొడుకు పుట్టాడు. బాబు చాలా హెల్దీగా ఉన్నాడు పది కొండు పౌన్లు ఉన్నాడట. నేను వెళ్ళి చూసాను ఏడ్తో నెలలోపిల్లాడిలా లేడు."

చదువుకొనే రోజుల్లో వాసవికి పెళ్ళి